సీఎం రిలీఫ్‌ఫండ్‌ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న వజ్రేష్‌యాదవ్‌ తదితరులు

కీసర: ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం రిలీఫ్‌ఫండ్‌ ఎంతగానో ఉపయోగపడుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్‌ అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీకి చెందిన సెరినిటీ స్కూల్‌ టీచర్‌ రమణమ్మకు రూ. 60 వేల చెక్కును ఆయన పంపిణీ అందజేశారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్‌ కాంగ్రెస్‌ కమిటీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా మున్సిపల్‌ పరిధిలోని 9వ వార్డు విజయపూరి కాలనీకి చెందిన కటికెల సాయికుమార్‌కు సీఎం రిలీఫ్‌ఫండ్‌ క్రింద మంజూరైన చెక్కును శుక్రవారం స్థానిక కౌన్సిలర్‌ కొమురెల్లి అనితాసుధాకర్‌రెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు.

అండర్‌గ్రౌండ్‌ డ్రైనేజీ పనులు ప్రారంభం



నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్‌ చైర్మన్‌ చంద్రారెడి

కీసర: నాగారం మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని నాగారం మున్సిపల్‌ చైర్మన్‌ కౌకుట్లచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్‌ పరిధిలోని 5వ వార్డు బౌద్ధనగర్‌ కాలనీలో సుమారు 8 లక్షల మున్సిపల్‌ నిధులతో చేపట్టనున్న అంతర్గత మురికి కాలువ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌ చైర్మన్‌ మల్లేష్‌ యాదవ్‌, కౌన్సిలర్‌ లావణ్యశ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



తూర్పు రమేష్‌

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీకి చెందిన తూర్పు రమేష్‌కు ఆల్‌ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్‌ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆల్‌ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త విజయ్‌భాస్కర్‌ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తూర్పు రమేష్‌ మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడంతోపాటు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతానన్నాను.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



ఘట్‌కేసర్‌: ఎదులాబాద్‌ దివ్యాంగుల కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్ట్‌ మేనేజర్‌ (డీపీఎం) సురేష్‌ హాజరై దివ్యాంగులతో కేక్‌ కట్‌ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగుల కేంద్రం ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు మాధురి, దివ్యాంగుల కేంద్రం ప్రతినిధులు శంకర్‌, నర్సింహ్మా, దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి కళాశాలలో సీఎస్‌ఐశాఖ ఏర్పాటు



కార్యక్రమంలో సీఎస్‌ఐ చైర్మన్‌, కళాశాల యాజమాన్యం

మేడ్చల్‌రూరల్‌: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్‌ కళాశాలలో సీఎస్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థిశాఖ ఏర్పాటు చేశారు. సీఎస్‌ఐ హైదరాబాద్‌ చైర్మన్‌ సుధాకర్‌, కళాశాల కార్యదర్శి త్రిశూల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎస్‌ఐ యొక్క ప్రాముఖ్యత, హైదరాబాద్‌ శాఖలో నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఇలాంటి సంస్థలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని త్రిశూల్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్‌ మోహన్‌, ప్రిన్సిపాల్‌ లోకనాథం, ట్రెజరర్‌ త్రిలోక్‌రెడ్డి, సీఎస్‌ఐ వైస్‌ ప్రెసిడెంట్‌ రమణ, రాము, దిలీప్‌రెడ్డి, రాజేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడికి పాల్పడిన నిందితుడి రిమాండ్‌



పరమేష్‌యాదవ్‌ (ఫైల్‌)

జవహర్‌నగర్‌: మైనర్‌ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన జవహర్‌నగర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన ఓ కుటుంబం అరుంధతినగర్‌లో జీవనం సాగిస్తున్నారు. వారి ఇంటి పక్కనే ఉండే ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన పర్వేశ్‌యాదవ్‌ అలియాస్‌ పరమేష్‌ (31) కూలీ పని చేస్తుండేవాడు. ఈ నెల 1న ఆ కుటుంబంలోని తల్లిదండ్రులు పనికి వెళ్లారు. అదే సమయానికి బాలిక ఆడుకుంటుండగా గమనించిన పరమేష్‌యాదవ్‌ బాలికకు మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రులకు విషయాన్ని తెలుపగా వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుడు అతని స్వగ్రామమైన ఉత్తర్‌ప్రదేశ్‌ అలహాబాద్‌కి పరార్‌ కాగా.. అతడిని పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు పరమేష్‌ యాదవ్‌ నేరాన్ని అంగీకరించడంతో రిమాండ్‌కు తరలించారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి



మేడ్చల్‌లో నివాళులర్పిస్తున్న నేతలు



డబీల్‌పూర్‌లో..



గౌడవెల్లిలో.. నివాళులర్పిస్తున్న నాయకులు



ఘట్‌కేసర్‌లో నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్‌ పావనీజంగయ్య తదితరులు



కీసరలో... నివాళులర్పిస్తున్న నాయకులు



జీజేఆర్‌నగర్‌లో.. నివాళులర్పిస్తున్న మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్‌, నాయకులు



దేవేందర్‌నగర్‌లో.. నివాళులర్పిస్తున్న ముస్లిం వెల్ఫేర్‌ అసోసియేషన్‌ కమిటీ సభ్యులు

మేడ్చల్‌: రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌ బాబాసాహెబ్‌ అంబేడ్కర్‌ వర్ధంతిని మేడ్చల్‌లో వివిధ పార్టీల ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని అంబేడ్కర్‌ విగ్రహాలకు అత్వెల్లి, డబీల్‌పూర్‌, నూతన్‌కల్‌, గౌడవెల్లి తదితర గ్రామాల్లో వర్ధంతిని నిర్వహించారు. వివిధ కార్యక్రమాలలో బీజేపీ, బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..

కుల వివక్షపై అంబేడ్కర్‌ ఎనలేని పోరాటం చేశారని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పావనీజంగయ్య అన్నారు. శుక్రవారం మున్సిపల్‌ అంబేడ్కర్‌ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్‌ వర్ధంతికి కాంగ్రెస్‌ బీ-బ్లాక్‌ అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌, ఎఫ్‌ఎస్‌సీఎస్‌ చైర్మన్‌ రాంరెడ్డి, మాజీ చైర్మన్‌ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్‌ మాధవరెడ్డి, కౌన్సిలర్లు ఆంజనేయులుగౌడ్‌, మల్లేష్‌, జహంగీర్‌, రవీందర్‌, మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ మశ్చేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌ మున్సిపల్‌ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణముదిరాజ్‌, అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు యాదవ్‌, దాసు, శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

కీసర: నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో శుక్రవారం రాజ్యాంగ నిర్మాణ బాబా సాహెబ్‌ అంబేడ్కర్‌ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కీసరలో అంబేడ్కర్‌ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నేతలు తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్లు కౌకుట్ల చంద్రారెడ్డి, ప్రణీతాగౌడ్‌, వైస్‌ చైర్మన్లు నరేందర్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్‌, కౌన్సిలర్లు, అంబేడ్కర్‌ సంఘం అధ్యక్షుడు కొమ్ముసుదర్శన్‌, ప్రధాన కార్యదర్శి తుడం శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌ అంబేడ్కర్‌ మార్గమే భారతదేశానికి అనుసరణీయమని కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జి మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్‌ అన్నారు. అంబేడ్కర్‌ వర్ధంతిని పురస్కరించుకొని జవహర్‌నగర్‌ కార్పొరేషన్‌ బీజేఆర్‌నగర్‌లో అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జవహర్‌నగర్‌ ప్రధాన చౌరస్తాలోని అంబేడ్కర్‌ విగ్రహానికి సీఐ సైదయ్య హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింహయాదవ్‌, మాజీ ఎంపీటీసీ మంజుల, వినయ్‌కుమార్‌, భాస్కర్‌, ప్రభాకర్‌, శ్రీనివాస్‌, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం వెల్ఫేర్‌ అసోసియేషన్‌ కమిటీ ఆధ్వర్యంలో..

జవహర్‌నగర్‌ ముస్లిం వెల్ఫేర్‌ అసోసియేషన్‌ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్పొరేషన్‌ దేవేందర్‌నగర్‌లో అంబేడ్కర్‌ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాషామియా, మహ్మద్‌ రషీద్‌, షేక్‌ షావలి, సునీత, కాలేషా, వహీద్‌, ఇస్మాయిల్‌, నాజీమ్‌ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌రూరల్‌: రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్‌ అంబేడ్కర్‌ వర్ధంతి సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాల్లో నాయకులు, ప్రజలు నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అంబేడ్కర్‌ విగ్రహానికి నివాళులర్పించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అంబేడ్కర్‌ చిత్రపటానికి నివాళులర్పించారు.



కండ్లకోయలో నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్‌, నాయకులు



మునీరాబాద్‌లో నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్‌, ఉపసర్పంచ్‌ నాయకులు



గుండ్లపోచంపల్లిలో నివాళులర్పిస్తున్న దళితులు

కొనసాగుతున్న ప్రజాపాలన విజయోత్సవాలు



కీసరగుట్టలో ధన్వంతరిహోమం



కళాశాల్లో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం

కీసర: ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో పోచమ్మ దేవాలయం, ప్రభుత్వ పాఠశాలల సమీపంలో చెత్తను తొలగించే పనుల్లో.. మున్సిపల్‌ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ ప్రణీతాగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్‌ చైర్మన్‌ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమిషనర్‌ నాగమణిలు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో..

కీసర: రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్‌ ఉత్తర్వుల మేరకు ప్రజాపాలన ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం నందు ధన్వంతరి హోమంను అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌ తటాకం నాగలింగం, ఈఓ సుధాకర్‌రెడ్డి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

కీసర: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మహాత్మా జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మేడ్చల్‌, హైదరాబాద్‌లో డిసెంబర్‌ 1 నుంచి 6 వరకు విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్‌ పోటీలు, నమూనా అసెంబ్లీ(మాక్‌ అసెంబ్లీ), వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను, దేశభక్తికి సంబంధించిన చలన చిత్రాలను ప్రదర్శించారు. అలాగే విద్యార్థులందరికి ప్రత్యేకమైన వంటలను అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ వనజాత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు అన్నపూర్ణ, అనురాధ, విద్యాసాగర్‌, సుకన్య, శృతి, గంగావతి, షాలిని, సమీర, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల పేరుతో విద్యాసంస్థలు విద్యార్థులను వేధిస్తున్నాయి



ఘట్‌కేసర్‌లో కార్పొరేట్‌ విద్యాసంస్థల దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న లక్ష్మణ్‌, హరీశ్‌

ఘట్‌కేసర్‌: ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారని, కార్పొరేట్‌ విద్యాసంస్థలు ఆత్మహత్యలకు నిలయాలుగా మారాయని ఏఐఎస్‌ఎఫ్‌ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్‌ అన్నారు. కార్పొరేట్‌ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేస్తూ శుక్రవారం అంబేడ్కర్‌ చౌరస్తాలో ఏఐఎస్‌ఎఫ్‌ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఆత్మహత్యలపై రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపడం లేదని, ర్యాంకుల కోసం ఉదయం నుంచి రాత్రి వరకు విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థుల ఆత్మహత్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని.. లేని పక్షంలో ఏఐఎస్‌ఎఫ్‌ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్‌, కార్యదర్శి అన్వర్‌, జిల్లా నాయకులు అజయ్‌, వెంకట్‌, మహేష్‌, సాయి, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

సోలార్‌ ఎనర్జీపై అవగాహన ఒప్పందం

బిట్స్‌ పిలానీ, ప్రీమియర్‌ ఎనర్జీస్‌ లిమిటెడ్‌ ఇండియాతో ఒప్పందం



ఒప్పందం కుదుర్చుకుంటున్న బిట్స్‌ పిలానీ వైస్‌ ఛాన్సిలర్‌ రాంగోపాల్‌రావు, ప్రీమియర్‌ ఎనర్జీస్‌ లిమిటెడ్‌ చైర్మన్‌ సురేందర్‌పాల్‌సింగ్‌ సలూజా

జవహర్‌నగర్‌: జవహర్‌నగర్‌ కార్పొరేషన్‌లోని హైదరాబాద్‌ క్యాంపస్‌ బిట్స్‌ పిలానీ, ప్రీమియర్‌ ఎనర్జీస్‌ లిమిటెడ్‌ ఇండియా పరిశ్రమ తమ భాగస్వామ్యాన్ని ప్రకటించారు. శుక్రవారం బిట్స్‌ పిలానీ క్యాంపస్‌లో వైస్‌ ఛాన్సిలర్‌ ప్రొఫెసర్‌ రాంగోపాల్‌రావు, ప్రీమియర్‌ ఎనర్జీస్‌ లిమిటెడ్‌ చైర్మన్‌ సురేందర్‌పాల్‌సింగ్‌ సలూజా అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బిట్స్‌ పిలానీ క్యాంపస్‌ వైస్‌ ఛాన్సిలర్‌ ప్రొఫెసర్‌ రాంగోపాల్‌రావు మాట్లాడుతూ.. అత్యాధునిక సోలార్‌ మాడ్యుల్స్‌తో భారతదేశం అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. ప్రపంచమంతా సౌరశక్తితోనే వెలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిట్స్‌ పిలానీ డైరెక్టర్‌ ముఖర్జీ, ప్రీమియర్‌ ఎనర్జీస్‌ లిమిటెడ్‌ చీఫ్‌ ప్రొడక్షన్‌ ఆఫీసర్‌ చంద్రమౌళీకుమార్‌, ఆర్‌అండ్‌డీ హెడ్‌ డాక్టర్‌ మీనాక్షి భైసారే, బిట్స్‌ పిలానీ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తశుద్ధితోనే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీబీఐ మాజీ జాయింట్‌ డైరెక్టర్‌ లక్ష్మీనారాయణ

పోచారం: ఫోన్లు స్మార్ట్‌గా రూపుదిద్దుకున్నట్లే పిల్లలు కూడా తెలివితేటలతో స్మార్ట్‌గా ఎదగాలని సీబీఐ మాజీ జాయింట్‌ డైరెక్టర్‌ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పోచారంలోని గ్యాలాక్సీ టవర్స్‌ వద్ద మేడిపల్లిలోని సేజ్‌ పాఠశాల వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లక్ష్మీనారాయణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిల్లలు క్రమశిక్షణతో పాఠ్యాంశాలపై పట్టు సాధించడంతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పర్యావరణవేత్త మిట్టపల్లి సురేష్‌ గుప్తా, స్కూల్‌ డైరెక్టర్‌ రోహిత్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌ సీతామహాలక్ష్మి, వైస్‌ ప్రిన్సిపాల్‌ చైత్ర, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

కాంగ్రెస్‌ పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు



తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను కలిసిన దొంతోజు వెంకటేష్‌

కీసర: కాంగ్రెస్‌పార్టీలో పనిచేసిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ అన్నారు. శుక్రవారం మేడ్చల్‌ నియోజకవర్గ యూత్‌ కాంగ్రెస్‌ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దొంతోజి వెంకట్‌చారి.. తోటకూర వజ్రేష్కయాదవ్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వెంకట్‌చారిని వజ్రేష్‌యాదవ్‌ అభినందించారు. కాంగ్రెస్‌ ప్రభుత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ.. యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్‌పార్టీలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. కీసర మండల కాంగ్రెస్‌ కమిటీ అధ్యక్షుడు కృష్ణాయాదవ్‌, తటాకం అభిలాష్‌, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలపై ప్రచారం

ఉప్పల్‌: ఉప్పల్‌ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాతా బృందాలు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. మండల పరిధిలోని ఉప్పల్‌, నాగోల్‌, ఫతుల్లాగూడ, బండ్లగూడ, నాగోల్‌ తదితర ప్రాంతాల్లో కార్యక్రమాలు కొనసాగాయి.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

గౌతంనగర్‌: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని భాష్యం విద్యాసంస్థల చైర్మన్‌ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి భాష్యం స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తెలివితేటలకు నిత్య జీవిత సమస్యల పరిష్కారానికి వాడాలన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదన్నారు. అనంతరం నూతనంగా మేనేజింగ్‌ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సాకేత్‌రామ్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మైఖేల్‌, సీఈవో చైతన్య, జెడ్‌ఈవో మార్కండేయులు, వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్స్‌, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

బోడుప్పల్‌: మేడ్చల్‌ జిల్లా కలెక్టర్‌ ఆదేశాల మేరకు శుక్రవారం బోడుప్పల్‌ కమిషనర్‌ రామలింగం మేడిపల్లి మండల పరిధిలోని పలు పాఠశాలలను పరిశీలించారు. జిల్లా పరిషత్‌స్కూల్‌, ఇందిరానగర్‌ మండల పరిషత్‌ పాఠశాల, మేడిపల్లి మండల పరిషత్‌ స్కూల్‌లో పారిశుద్ధ్యం, టాయిలెట్స్‌, భోజనశాల, వండిన వంటలు, మెనూను పరిశీలించారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.

వ్యక్తి ఆత్మహత్య



రాజు (ఫైల్‌)

జవహర్‌నగర్‌: మద్యానికి బానిసై మనస్థాపంలో పెట్రోల్‌ పోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జవహర్‌నగర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌ కార్పొరేషన్‌ గిరిప్రసాద్‌నగర్‌ కాలనీలో నివసించే రాజు తన భార్య లక్ష్మీ, తల్లి, ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నారు. పనికోసం వారి పిల్లలను గిరిప్రసాద్‌నగర్‌లో తల్లి శశికళ వద్ద ఉంచి.. భార్యభర్తలు వలస వెళ్తుండేవారు. ఇటీవల కామారెడ్డి జిల్లా నుంచి వచ్చి ఉంటున్నారు. మద్యానికి బానిసైన రాజు భార్య లక్ష్మీ, తల్లి శశికళపై అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఈ నెల 5న భార్య లక్ష్మీ మధ్యాహ్నం కల్లు తీసుకురావడానికి దమ్మాయిగూడకు వెళ్లగా.. తల్లి శశికళ ఇంటి పక్కన వారితో మాట్లాడుతోంది. ఈ క్రమంలో రాజు భార్య లక్ష్మీకి ఫోన్‌ చేసి ఎక్కడున్నావని అడగగా దమ్మాయిగూడలో కల్లు కోసం వెళ్లానని చెప్పగా ఫోన్‌ కట్‌ చేశాడు. తిరిగి భార్య ఫోన్‌ చేయడానికి ఎంత ప్రయత్నించినా భర్త స్పందించకపోవడంతో అత్త శశికళకి ఫోన్‌ చేయగా.. తన భర్త రాజు పెట్రోల్‌ పోసుకున్నాడని తెలిపింది. వెంటనే పక్కింటివారితో తలుపులు పగలగొట్టి చూడగా.. అప్పటికే రాజు పూర్తిగా కాలిపోయి కనిపించాడు. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



చెక్కులు అందజేస్తున్న వజ్రేష్‌యాదవ్‌

బోడుప్పల్‌: సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్‌ అన్నారు. సీఎం సహాయ నిధి నుంచి మేడ్చల్‌ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన రమణమ్మకు రూ 60వేలు, ప్రసాద్‌కు రూ. 35వేలు, సీతారాంరెడ్డి రూ.60 వేలు, నర్సారెడ్డి 60వేలు, ఆగమ్మకు రూ.60వేలు చెక్కులను శుక్రవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్‌ పార్టీ కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ్మా యాదవ్‌, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి జైపాల్‌రెడ్డి, సిసిందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లమందు పట్టివేత



స్వాధీనం చేసుకున్న నల్లమందు

ఉప్పల్‌: ఉప్పల్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో పోలీసులు నల్లమందు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన బహదూర్‌ గుర్జర్‌ నగరానికి వలస వచ్చి ఉప్పల్‌ గణేష్‌ నగర్‌లో ఉంటూ టైలర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో అతను రాజస్థాన్‌కు చెందిన లక్ష్మణ్‌ మాలిక్‌ వద్ద నల్లమందు తక్కువ ధరకు కొనుగోలు చేసి నగరంలో అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. దీనిపై సమాచారం అందడంతో మహేశ్వరం ఎస్‌ఓటీ పోలీసులు, ఉప్పల్‌ పోలీసులతో కలిసి శుక్రవారం అతడి ఇంటిపై దాడి చేశారు. ఈ సందర్భంగా నిందితుడు బహదూర్‌ గుర్జర్‌ను అదుపులోకి తీసుకుని కిలో నల్లమందు స్వాధీనం చేసుకున్నారు. బైక్‌, సెల్‌ఫోన్‌ను సీజ్‌ చేసిన పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు తెలిపారు.